జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 1-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 296 పేజీలు: 4 వెల : రూ.7



## ఆలయాల్లో.. భద్రత డొల్ల!

* సీసీ కెమెరాలు అలంకార ప్రాయమే
* పర్యవేక్షించే నాథుడే కరువాయే
* ఆలయాల గోడలపై అన్యమత ప్రచారాలు
* జిల్లాలో కలకలం సృష్టించిన ఘటన
* చోద్యం చూస్తున్న దేవదాయ శాఖాధికారులు

శ్రీకాకుళం క్రైం, మార్చి 31 (వార్త): జిల్లాలోని పలు ఆలయాల్లో భద్రత అంతంత మాత్రంగానే ఉంది. పలు ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా అవి పనిచేసిన దాఖలాలు అంతంత మాత్రమే. వాటిని పర్యవేక్షించే నాథుడు లేరు. అన్ని ఆలయాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు సూచనలు చేస్తున్నా దేవదాయ శాఖాధికారులు, ఆలయ కమిటీలు పట్టించుకోవడం లేదు. ఏదో మొక్కుబడిగా పెట్టేసి వదిలేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనివల్ల పలుచోట్ల ఆలయాల్లో చోరీలు జరుగుతున్నాయి. జలుమూరు మండలంలోని వివిధ ఆలయాలలోని గోడలపై అన్యమత ప్రచారానికి సంబంధించిన రాసిన రాతలు జిల్లాలో కలకలం సృష్టించాయి. దీనిపై కొందరు ఫిర్యాదులు చేయడంతో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తగు చర్యలు చేపట్టారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు పనిచేస్తున్న తీరును సోమవారం రాత్రి పోలీసులు పరిశీలించారు. ఆలయానికి సంబంధించిన మొత్తం 32 కెమెరాలు ఉండగా ఎన్ని పనిచేస్తున్నాయి.. పనిచేయని కెమెరాలు ఎన్ని అన్న వివరాలు సేకరించారు. అలాగే ఇచ్ఛాపురంలోని పలు ఆలయాల్లోనూ పోలీలు తనిఖీలు చేశారు. సీసీ కెమెరాలు పనిచేసేలా దేవదాయ శాఖాధికారులతో పాటు ఆలయ నిర్వాహకులు, కమిటీలకు ఆదేశాలు జారీ చేశారు.





## మత్స్యకారులకు భరోసా కల్పిస్తాం



**శ్రీకాకుళం, మార్చి 31(వార్త):** గత ప్రభుత్వం మత్స్యకారులకు తీరని లోటు చేసిందని మత్స్య కారుల భరోసా కూడా ఇవ్వలేని పరిస్థితి కల్పించిందని అటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వం లో ఉండదని, కొత్తగా పేర్ల నమోదు చేసుకుని మత్స్యకారులకు భరోసా కల్పిస్తామని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. కుందువాని పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇండ్లు నిర్మాణం, చేపడతామని ఎంపీ నిధులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటుచేసి ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. అన్ని రకాలుగా మత్స్యకారుల గ్రామాలకు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# భక్తి, శ్రద్ధలతో రంజాన్

**- మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు - శ్రీకాకుళంలో పాల్గొన్న& ఎమ్మెల్యే శంకర్**





**శ్రీకాకుళం, మార్చి 31(వార్త):** శ్రీకాకుళంలోని జామియా మసీదు , సింగపురంలోని మసీదుల్లో ముస్లిం సోదరులు రంజాన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థన చేశారు ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెలరోజుల పాటు ఎంతో కఠోర దీక్షతో ఉపవాసాలు చేసి రంజాన్ వేడుకలను జరుపుకోవడం ఎంతో విశేషమని, ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. శాంతి సౌభ్రతత్వం, ఐకమత్యం ఒకరికొకరు అనురాగాలు పంచుకోవడం ముస్లిం సోదరులు వారి స్నేహభావం ఎంతో గొప్పదని, ముస్లిం సోదరులు అంటే ఎంతో గౌరవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పలాస :** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ జామియా మసీద్‌లో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని పలాస కాశీబుగ్గ జామియా మసీదు అధ్యక్షులు షేక్ బాషా అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో పలాస కాశీబుగ్గ జామియా మసీదులో నమాజ్ చదువుకొని, ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ మబారక్ చెప్పుకొని అల్లాకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈమామ్ ముక్తర్ ఆలం మాట్లాడుతూ రంజాన్ పండుగ సామరస్యానికి సుహృద్భావానికి సర్వమానవ సమానత్వానికి, కరుణక దాతృత్వానికి ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ జామియా మజీద్ ప్రెసిడెంట్ బాష, సెక్రటరీ భషీర్,హీమామ్, ముక్తార్ అలామ్.రాజేష్, జిలాని గౌస్, సాహిద్, తమీమ్, సాహిద్, మౌల, పప్పు, బబ్లు జబ్బార్, ఫిరోజ్, బబ్లు, ఫకీర్, జామియా మజీద్ పెద్దలు,జామియా మసీద్ సభ్యులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం :** ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. రంజాన్‌గా సంబోధించే ఈద్-ఉల్-ఫితర్ పండగ సందర్భంగా పట్టణంలోని కస్పా వీధి మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మసీదు ఇమామ్ ఎండి అస్లాం ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగను చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రార్ధనల అనంతరం ముస్లిం మత పెద్ద జోహార్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచం సోదర భావంతో మెలగాలని, అందరి జీవితాల్లో సుఖ శాంతులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ ప్రార్ధనల్లో ముస్లిం మత పెద్దలు హెచ్ఎం అబ్దుల్లా, అమీర్ అలీ, జుల్లు ఆలీ బకరి, యూసఫ్ ఖాన్, అలీమ్ ఖాన్, ఎండి ఉస్మాన్, బషీర్, భాషి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, మార్చి 31(వార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం టెక్కలి నియోజకవర్గంకు చెందిన 14 మందికి లబ్ధి దారులకు రూ.14,73,550 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి వర్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనులపై అక్రమ కేసులు పెడుతున్న ఎక్సైజ్ అధికారులు



**మందస, మార్చి 31(వార్త):** ఎక్సైజ్ అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు పెడుతున్నారని, మందస మండలం గిరిజన గ్రామాల్లో నాటు సారా తయారీకి, అమ్మకాలకు సంబంధంలేని గిరిజన యువకులు, గిరిజన మహిళలు, బాలింత లపై ఎక్సైజ్ పోలీసులు అక్రమంగా కేసులు బనా యిస్తున్నారని శ్రీకాకుళం జిల్లా గిరిజన సంక్షేమ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు సవర నరసింహారావు, ఉపాధ్యక్షుడు సవర హరికృష్ణ, సవర బాలకృష్ణ, ఎస్.హరి, సవర సోమయ్య, ఎస్.లక్ష్మణరావు, ఎస్.శంకర్, ఎస్.మాధవ, ఎస్.జయరాజ్, ఎస్.తులసీ రావ్, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కె.రమేష్ ఆరోపించారు. సోమవారం వారు మాట్లాడుతూ గిరిజన యువకులు, బాలింతలపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని శ్రీకాకుళం జిల్లా గిరిజన సంక్షేమ పరిరక్షణ సంఘం ఖండిస్తోందన్నారు. అక్రమ కేసులు ఆపక పోతే గిరిజనుల ఆగ్రహం చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్టు వారు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.



## కొరికానకు పురస్కారంపై హర్షం

**మెళియాపుట్టి, మార్చి 31(వార్త):** నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టనష్టాలలో భాగస్వామ్యమౌతూ వివిధ రకాల సేవలు అందించిన పలువురుకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా అందించిన పురస్కారాలలో భాగంగా శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియోజకవర్గానికి చెందిన జనసేనపార్టీ నాయకురాలు కోరికాన భవానీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పురస్కారం అందించారు.ఫౌండేషన్ ద్వారా వివిధ సేవలను పాతపట్నం నియోజక వర్గములో జనసేన పార్టీ నాయకురాలు కొరికాన భవనీకి అందిస్తు సేవా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సేవా పురస్కారాన్ని రాష్ట్రంలో పలువురికి అందజేసే కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం తమ జనసేన పార్టీ నాయకురాలు భవానికి రావడం పట్ల ఆ పార్టీ నాయకులు దుక్క బాలరాజు, చంటి, తిరునగరి ప్రసాద్, ఈశ్వరరావు, హరికృష్ణ, ప్రశాంత్, కిరణ్, భరత్, జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, యువకులు తదితరులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**మెళియాపుట్టి, మార్చి 31(వార్త):** మండలంలో రంజాన్ వేడుకలలో భాగంగా ముస్లిం సోదరులకు సోమవారం నాడు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి మండల కేంద్రంలోని ముస్లీం వీధిలో సుమారు 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో మాట్లాడారు. అనంతరం వారితోపాటు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఆయనతో పాటు ముస్లీం మత పెద్దలు తదితరులున్నారు.

## పలువురిని పరామర్శించిన జనసేన నాయకుడు కోత పూర్ణచంద్రరావు

**పలాస, మార్చి 31(వార్త):** మాజీ మున్సిపల్ చైర్మన్, జనసేన నాయకుడు కోత పూర్ణచంద్రరావు సోమవారం పలువురిని పరామర్శించారు. పలాస మండలం గొల్లమాకన్నపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు కోరాడా మధుసూదన్ దురదృష్టవశాత్తు ఇటీవల ఆకస్మికంగా రోడ్ ప్రమాదంలో మరణించారని తెలుసుకొని పరామర్శించారు. ప్రముఖ వైద్యులు టీ బాలకృష్ణ గ తండ్రి నిన్న అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైనారని తెలుసుకొని, వారి మృతి పట్ల చింతిస్తూ బాలకృష్ణని వాదరస్తు, ప్రముఖ న్యాయవాది రవి పట్నాయక్ తల్లి మరణించారని తెలుసుకొని వారింటికి వెళ్లి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రముఖ వైద్యుడు బాలకృష్ణకు పితృవియోగం



**పలాస, మార్చి 31(వార్త):** ప్రముఖ వైద్యుడు తాళాభక్తుల బాలకృష్ణ తండ్రి మల్లేశ్వరరావు (72) అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. మల్లేశ్వరరావు ఆర్ఎంపీగా సేవలు అందించారు. ఆయన మృతికి వైద్యులు డాక్టర్ మల్లేశ్వరరావు, డాక్టర్ కూన మోహన్‌రావు, డాక్టర్ హేమచందర్, డాక్టర్ రామ్ నరేష్, డాక్టర్ లీల రాణి కోదండరావ్, డాక్టర్ సుధీర్, పొందర జగదీష్, మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, టిడిపి నాయకులు బట్ట నాగరాజు, వైసిపి నాయకులు శ్రీరాములు, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, కృష్ణారావు తదితరులు సంతాపం తెలిపారు. చిన్నబడంలోని బాలకృష్ణ స్వగృహం నుంచి జన సందోహం మధ్య పార్థివదేహానికి వీడ్కోలు పలికారు.



## గాయపడిన కార్యకర్తకు అండగా ఉంటాం

**పలాస, మార్చి 31(వార్త):** విద్యుదాఘాతానికి గురైన టీడీపీ కుటుంబ సభ్యుడు జానకిరావును పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పరామర్శించి అండగా ఉంటామని స్పష్టం చేశారు. వజ్రపుకొత్తూరు మండలం, కొత్తపేట గ్రామంలోని జానకిరావు నివాసానికి ఎమ్మెల్యే శిరీష సోమవారం చేరుకుని పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. జరిగిన ఘటనపై ఎమ్మెల్యే చింతిస్తూ త్వరగా ఆయన కోలుకోవాలని ఆకాంక్షించారు . కష్టాల్లో ఉన్న ప్రతి టీడీపీ కుటుంబ సభ్యునికి పార్టీ అండగా ఉంటుందన్నారు. జానకిరావుకి జరిగిన ఘటన దురదృష్టకరమని ఆయన ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని, ఆయన కుటుంబానికి భరోసానిచ్చారు. ఆమె వెంట టీడీపీ నాయకులు మల్ల సూర్యం,పుచ్చ ఈశ్వరరావు, గోవిందు పాపారావు, బైపల్లి నారాయణ, కంబాల రాంబాబు, చింతా నారాయణ, దుర్రు నారాయణస్వామి తదితరులున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



**మందస, మార్చి 31(వార్త):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఔగాన ఈశ్వరరావుతో పాటు నాయకులు అన్నారు. మందస మండలంలోని సొండిపూడి గ్రామంలో గల బీసీ కాలనీలో మంచి నీటి సమస్య ఉందని స్తానికులు చెప్పడంతో టీడీపీ నాయకులు తక్షణమే స్పందించారు. పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంలో ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకు నిర్మించి, ప్రారంభోత్సవం చేయడం జరిగిందని చెప్పారు. గ్రామాల్లో మౌలిక సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టీడీపీ ఔగాన ఈశ్వరరావు, చింతాడ లక్ష్మీనారాయణ, మిస్క గణపతి, ఎ.నారాయణరావు బి.మురళి ఎం.మోహన్, టి.మహేష్, కె.సింహాద్రి, కె.రామారావు వై.సత్యం, ఎం.సురేష్, మద్ది సత్యం, కె.రాజు, ఎం.భాస్కరరావు, జి.శ్రీను బి.ప్రకాష రావు, జె.కాళిదాస్, మహిళలు పాల్గొన్నారు.

## యువసూర్య ఆధ్వర్యంలో చలివేంద్రం

**ఇచ్ఛాపురం, మార్చి31(వార్త):** నార్త్ కేబిన్ దగ్గర యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృష్ణమూర్తి మాస్టర్ జ్ఞాపకార్థంతో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రాన్ని ప్రభుత్వాసుపత్రి సూపరేంటెండెంట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి ప్రారంభించరు. ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వేసవిలో మూడు నెలలు పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేల ప్రజలకు దాహర్తి తీర్చి ఒక పేద మహిళకు ఉపాధి యిచ్చి ఈ సేవలు నడుపుతున్న యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ న్యాయవాది .రాంబాబు కు కృత్షతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మేనేజ్ మెంట్ సాహుకారి భాను తేజ, జై.సుందర్ నారాయణ, ఎంపీటీసీ కాళ్ల గోపి, చిన్ని బైరి, పేరయ్య, గిరి , .రామారావు, ప్రేమ్ దోలాయి, సంతోష్, .ధర్మరాజు, .శ్రీను, అభిమాన్య సాహు, గ్రామ పెద్దలు మరియు యుత్ పాల్గున్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**మెళియాపుట్టి, మార్చి 31(వార్త):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ శత వసంతాల సందర్భంగా ఆ సంఘ సభ్యులు సలాన రాఘవరావు ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండలం, వసుంధర గ్రామంలో ఉగాది వేడుకలను ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ సంఘ సభ్యులు రాఘవరావు మాట్లాడుతూ తను సుమారుగా 40 సంవత్సరాలకు పైబడి ఆర్ఎస్ఎస్ సభ్యులుగా కొనసాగుతూ వివిధ సేవా కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. ఆలాగే హైందవ సనాతన ధర్మం గూర్చి, ఉగాది విశిష్టతను గూర్చి తెలిపారు.సుమారు వేయి మందికి భవిష్యత్తులో స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందించే కార్యక్రమం చేపడుతున్నామని, దీంట్లో సేవ చేయాలనే తపనున్న యువత భాగమవ్వాలని, వారికి కనీస 15000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి అనేక అంశాలను ఈ సందర్భంగా ఆయన తెలియజేయపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యతలు కలిగి వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టరేట్ అవార్డు గ్రహీత బెస్త కామేశ్వరరావు, వివిధ సైనిక పోరాటాల్లో తెగువ చూపించిన వీరజవాన్ బి. జయకృష్ణలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లను సైతం సన్మానం చేసామన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సంబంధించి పలువురు వ్యక్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్, బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనజంకి రమేష్, రవికుమార్, శ్రీనివాసరావు, శంకర్రావు, అప్పలనాయుడు మాస్టారు, ఆర్ఎస్ఎస్ సభ్యులు, రైతులు, యువకులు, మహిళలు, పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి సీదిరిపై కేసు నమోదు



**పలాస, మార్చి 31(వార్త):** రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తో పాటు ఆయన అనుచరులు 16 మంది పై కూడా కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలలోనికి వెళితే పలాస మండలం చిన్న నీలావతి గ్రామానికి చెందిన ప్రజాసంఘాల నాయకుడు తెప్పల. డిల్లీరావు మూడు నెలల క్రితం అనుమానాస్పదంగా మతి చెందారు. దీనిపై డిల్లీరావు భార్య కమల తన భర్త హత్యకు గురయ్యారని కేసు విచారణ వేగవంతం చేయాలని ఫిర్యాదు చేశారు. అనంతరం పలుమార్లు పోలీసు స్టేషన్ కు వెళ్లి విచారణ ఎంత వరకు వచ్చిందని ప్రజాసంఘాలతో పాటు తామాడ కమల పలుమార్లు ప్రశ్నించినప్పటికీ రెండు, మూడు రోజులు అంటూ పోలీసులు చెప్పడంతో ఆమె వెనుతిరిగారు.

మూడు నెలలు అయినా కేసు విచారణ లో పురోగతి లేకపోవడంతో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, డిల్లీరావు భార్య కమల, ప్రజాసంఘాలతో పాటు ఈ నెల 28వ తేదిన కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు డిల్లీరావు కేసుపై జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందించాలని వచ్చారు. ఎస్పీఅప్పటికి రాకపోవడంతో స్టేషన్ ముందు బైఠాయించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్పారావు ఇది సరైన పద్ధతి కాదని, మీకు న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయించాలని హెచ్చరించడంతో మంత్రికి డిఎస్ పి కి మధ్య వాగ్వివాదం చోటుచేసుకున్న విషయం విధితమే.

అయితే ఈ నెల 28వ తేదిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన అనుచరులతో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు గుంపుగా చేరుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలిగించారనే ఆరోపణతో కాశీబుగ్గ పోలీసులు సీదిరి అప్పలరాజుతో పాటు ఆయన అనుచరులు 16 మంది పై కాశీబుగ్గ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో చర్చనీయాంశమైంది.

## హెన్నాళి సమీపంలో ఎనిమిదెకరాల జీడి తోటల దగ్ధం

**మందస, మార్చి 31(వార్త):** మందస మండలంలోని హెన్నాళ్ళి గ్రామం సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు ఆరెకరాల జీడితోటలతో పాటు ఇతర చెట్లు, మామిడి మొక్కలు దగ్ధమయ్యాయి. ప్రత్యక్షసాక్షులు మందస అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించారు. దీంతో సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, అగ్ని మంటలను అదుపు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు.

ఓ వైపు అగ్నికి తోడు గాలి తోడవ్వగా.. ఎండిన ఆకులు, అలములు మంటలను మరింత వ్యాపింపజేశాయి. సోంపేట మండలంలోని పొత్రఖండ గ్రామానికి చెందిన వందారు హిమాంశు, మందస మండలంలోని సిద్ధిగాం పంచాయతీ శ్రీరాంపురం గ్రామానికి చెందిన పందిరి కృష్ణారావు అనే రైతులకు సంబంధించిన తోటలతో పాటు ఇతరుల తోటలు కూడా కాలిపోయాయి. అతి కష్టమ్మీద అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయగలగడంతో ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించలేదు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.





# నేడు మందసలో వీర గున్నమ్మ వర్ధంతి

**వ్యవసాయ రంగం-ప్రభుత్వ విధానాలు అనే అంశంపై సదస్సు**

**మందస, మార్చి 31(వార్త):** మందస మండలంలోని వీరగున్నమ్మపురం వద్ద వీర గున్నమ్మ వర్ధంతి సందర్భంగా ఉదయం 9గంటలకు గున్నమ్మ 85వ వర్ధంతి నిర్వహిస్తున్నట్టు ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి మట్ట ధర్మారావు చెప్పారు. వీర గున్నమ్మ స్తూపం వద్ద పూలమాలలు వేసిన అనంతరం 10గంటలకు జె.కే.ఫంక్షన్ హాల్(మందస)లో వ్యవసాయ రంగం-ప్రభుత్వ విధానాలు అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు.

సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.కేశవరావు(విజయవాడ) హాజరవుతున్నారని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పలాస-కాశీబుగ్గపై డ్రోన్ నిఘా

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు**

**చెక్ పెడుతున్న జిల్లా పోలీసు యంత్రాంగం**



**పలాస, మార్చి 31(వార్త):** నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తుందని కాశిబుగ్గ డిఎస్పి ఎం వెంకట అప్పారావు అన్నారు. శనివారం కాశీబుగ్గ పలాస పరిధిలో పట్టణ ప్రాంతాలు, గ్రామీణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట , జూదం తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు అరికట్టడమే లక్ష్యంగా డ్రోన్ కెమెరా తో క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల సోమవారం మేరకు నిఘా ఏర్పాటు పెట్టడం చేయడం జరిగింది. ప్రత్యేకంగా పాడుపడిపోయిన ఇల్లు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకోవాలి

**పలాస, మార్చి 31(వార్త):** అసమానతలు లేని సమాజం కోసం పాటుబడిన మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకోవాలని కలం నగిరి కుమార్ అన్నారు. సోమవారం సమసమాజ స్థాపన కోసం పాట చిత్రీకరణ కలం గళం క్రియేషన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, రైల్వే గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో చేశారు. సమ సమాజ స్థాపన కోసం పాట చిత్రీకరణ జరిగింది. ఈ సందర్భంగా కలం నగిరి.కరుణాకర్ మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం పాటుబడిన మహనీయుల జీవిత చరిత్ర, పుట్టినరోజులు గుర్తుచేస్తూ ప్రజల్లో చైతన్యము కొరకు ప్రజలందరూ ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ట జోగారావు, %వీచీూ% ఎంఎన్ ఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు గీతారాణి, ఏపీఎస్జీవో %ం%గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, ఉపాధ్యాయులు బోకర దుర్యోధన చెల్లూరు పద్మలోచన, సూర్యం, తెప్ప పాపారావు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిష్ట వేసిన ఏనుగుల గుంపు



**భామిని, మార్చి 31(వార్త):** భామిని మండలం పాత బిల్లుమడలోని వంశధార నది సమీపంలో ఉన్న తోటల్లో ఏనుగుల గుంపు తీష్ట వేసినట్లు స్థానికులు సోమవారం తెలిపారు. వివిధ రకాల పంటలను ఏనుగుల గుంపు ధ్వంసం చేస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా పాత బిల్లుమడ, బిల్లుమడ, సింగిడి గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని బత్తిలి ఎస్ఐ డి. అనిల్ కుమార్ సూచించారు. ఏనుగుల గుంపు కదలికలపై స్థానిక ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ అన్నారు.

# విప్లవ వీరుడు గుంటు అప్పన్న



**ఇచ్ఛాపురం, మార్చి31(వార్త):** విప్లవ వీరుడు గుంటు అప్పన్న అని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన భేతాళపురం గ్రామానికి చెందిన స్వర్గీయ గుంటు అప్పన్న ప్రథమ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కామ్రేడ్ గుంటు అప్పన్న జీవితం నూతనతరంకి స్ఫూర్తినిచ్చే ఆదర్శ విలువలు ఉన్న జీవితమన్నారు. జీవితం చివరి వరకు తన సొంత ప్రయోజనాల కంటే ప్రజల ప్రయోజనాల కోసమే దీక్షతో చురుకుగా పనిచేసిన వ్యక్తి గా కొనియాడారు. విప్లవం కోసం తన శక్తినంత ధారబోసి నిరాడంబరంగా పనిచేసిన గొప్ప కామ్రేడ్ అని, 1990 సమయంలో ఉద్దానమంతా ఎగిసిన పోరాటాలతో నిండి ఉందని, ఆ పోరాటాల్లో అప్పన్న పాత్ర గణనీయమైనదన్నారు. ముఖ్యంగా కామ్రేడ్ సుధన్న నాయకత్వంలో జరిగిన తీర ప్రాంత భూములు పంపిణీలో నిస్వార్ధంగా పనిచేస్తూ, వేలాది ఎకరాలు ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ అప్పన్నదన్నారు.ఈ క్రమంలో తన కుటుంబము అనేక కేసులను చిత్రహింసలకు గురై ఎన్నో ఇబ్బందుల పాలైన విప్లవ ఉద్యమాన్ని విడవకుండా రాజ్య హింసను ఎదిరిస్తూ విప్లవోద్యంతో బలంగా నడిచిన గొప్ప చరిత్ర ఆయన కుటుంబానిదన్నారు. గుంటు అప్పన్నని స్మరించుకోవడం అంటే మలిదశ పోరాటాన్ని, తీర ప్రాంత భూములను పరిరక్షించుకోవడమే అన్నారు. ఆయన మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన లక్ష్మణ్, మడియా రామకృష్ణ, గుంటు రామస్వామి, రమేష్, కపిల్, పాపారావు, దున్న హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రంగంలో నైపుణ్యాలు-ఉద్యోగావకాశాలపై జెమ్స్‌లో 3న అవగాహన సదస్సు

**శ్రీకాకుళం, మార్చి 31(వార్త):** ఆరోగ్య రంగంలో ఉద్యోగావకాశాలపై ఈ నెల 3న రాగోలులోని జెమ్స్ హాస్పిటల్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని బొల్లినేని మెడ్స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కిమ్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు విచ్చేస్తారన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆరోగ్య రంగంలో శిక్షణ, ఉపాధి అవకాశాలపై ఈ సదస్సులో వివరిస్తారన్నారు. ఈ ఏడాది శిక్షణలో ఒక నెల ప్రాథమిక శిక్షణ, 11 నెలల ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ శిక్షణలో స్టైఫండ్ అందిస్తామన్నారు. శిక్షణ అనంతరం కోర్సు సర్టిఫికెట్ అందజేసి, ఉద్యోగావకాశాలు అందజేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 7680945357, 7995013422 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఉగాది వేడుకలను ప్రతిబింబించిన సాంస్కృతిక సంస్థలు



**పలాస, మార్చి 31(వార్త):** పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. లలిత కళారంజని తన 34 వా వార్షికోత్సవ ఉత్సవాలు కాశిబుగ్గ హై స్కూల్ లలిత్ కళారంజనీవేదికపై రేజేటి నీలకంఠ సత్యనారాయణ మూర్తి పంచాంగ శ్రవణంతో ప్రారంభించింది. నవ చైతన్య కళానాట్యమండలి తగరపువలసకు చెందిన ప్రఖ్యాత కళాకారులు సరగడ చెన్నారెడ్డి పద్మావతి లచే రైతు వెతలపై జానపద నృత్యం ప్రేక్షకులను మంత్ర ముగ్ధున్ని చేసింది. సంస్థ వ్యవస్థాపకులు బూర్జి కోటేశ్వరరావు, నూతన అధ్యక్షులు మల్లా కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శివ జ్యోతి, తంగుడు గంగాధర్, కొత్తపల్లి పద్మనాభచారి, చిన్న చారి పెంట ఓం ప్రకాష్ అర్జున్ మాస్టారులచే గత 34 ఏళ్లలో సంస్థ చేపట్టిన పలు సేవా సాంస్కృతిక కార్యక్రమాలు వివరించారు. లలిత శ్రీ కళా సమితి శ్రీకాకుళం వారిచే మతమా.....మానవత్వమా అనే సాంఘిక నాటిక అద్భుతంగా ప్రదర్శించారు. దర్శకత్వం వహించిన లోకనాథం రామలింగ స్వామిని, మరో ప్రముఖ కళాకారులు మల్ల సూర్యనారాయణను సన్మానించి సత్కరించింది. జన జాగృతి సంస్థ పలాసలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనంసన్మాన సత్కారాలు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల కృష్ణమూర్తి, కుమార్ నాయక్ వివిధ జిల్లాల నుంచి కవులు కళాకారులు పాల్గొనగా చిన్నారులచే కూచిపూడి దృశ్యాలు ఆహుతులను అలరించాయి. ప్రాంగణంలో సత్సంగాలు రామాయణ పారాయణము, హరికథ వంటి సంస్కృతిక ప్రదర్శన నిర్వహించగా, పలాసలో బడ్డీ పోలమ్మ జాతర ఉగాది వేడుకలను ప్రతిబింబించింది.

## ప్రయాణికులకు మంచినీటి సదుపాయం

**శ్రీకాకుళం, మార్చి 31(వార్త):** శ్రీకాకుళం బస్ కాంప్లెక్స్ లో క్యాంటీన్ యజమాని వితరణతో సోమవారం ప్రయాణికులకు మంచినీటి సదుపాయం కల్పించారు. డిపో డీటీ విజయకుమార్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ అమం సింహుడు, ఏఎంటీ రమేష్, సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. డిపో మేనేజర్-2 శర్మ తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546